సమగ్ర విచారణ జరిపించాలి

కుట్ర వెనక ఎవరున్నారో తేల్చాలి

దేవరకద్ర కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కొండా ప్రశాంత్ రెడ్డి

హత్యకు కుట్ర వ్యవహారంపై డీజీపీకి ఫిర్యాదు చేసిన ఎంపీ డికె అరుణ

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: దేవరకద్ర నియోజకవర్గం బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి కొండా ప్రశాంత్ రెడ్డి పై హత్యకు కుట్ర జరిగిందన్న వ్యవహారం పై మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ సీరియస్‌గా తీసుకున్నారు. ఈ మంగళ వారం పార్లమెంట్ కన్వినర్ డోకూర్ పవన్ రెడ్డి, కొండా ప్రశాంత్ రెడ్డితో కలిసి డీజీపీకి ఫిర్యాదు చేశారు. గత కొన్ని రోజులుగా కొండా ప్రశాంత్ రెడ్డి హత్యకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. రూ.2 కోట్ల 50 లక్షల సుపారీ ఇచ్చి హత్యకు కుట్ర చేసినట్లు అనుమానాలు ఉన్నాయని, దేవరకద్ర, మహబూబ్‌నగర్ పరిసరాల్లో ప్రశాంత్ రెడ్డి మూమెంట్స్ పై కొన్ని రోజులుగా రెక్కి చేసినట్లు తమకు అనుమానం కలిగిందని డీజీపీకి తెలిపారు. ఈ మేరకు బూత్ పూర్ నలుగురు అనుమానితులను భూత్పూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, ఎక్కడి నుంచి వచ్చారు,,? ఎవరు పంపారు..? ఈ కుట్ర వెనుక ఎవరి హస్తం ఉంది అనే పలు కోనసాగుతున్న కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ కుట్రపై సమగ్ర విచారణ జరిపించాలని డీజీపీని కోరారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో వాస్తవాలు తెలిసేలా సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కొండా ప్రశాంత్ కు థ్రెట్ ఉన్నట్లు అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఈ కుట్ర వెనుక ఎవరున్నది తేల్చి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

బిజెపికి ఫిర్యాదు చేసేందుకు కార్యాలయానికి చేరుకున్న ఎంపీ అరుణ, చిత్రంలో కొండా ప్రశాంత్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి

మే 5లోపు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల

తుది జాబితా సిద్ధం చేయాలి

వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన జిల్లా కలెక్టర్

వనపర్తి,ఏప్రిల్22 ప్రభాతవార్త:ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి మే 5లోపు లబ్ధిదారుల తుది జాబితా సిద్ధం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి చట్టం అవగాహన సదస్సుపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వివరిస్తూ నియోజక వర్గాల వారిగా ఇందిరమ్మ కమిటీలు సిఫారసు చేసే లబ్ధిదారుల జాబితాను స్పెషల్ ఆఫీసర్ ద్వారా క్షేత్రస్థాయిలో స్క్రూటినీ చేసి జాబితాను ఇంచార్జీ మంత్రి సంతకంతో తుది జాబితా రూపొందించి నిర్మాణాలు గ్రౌండింగ్ అయ్యే విధంగా చూడాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు 400 నుండి 600 చదరపు ఫీట్లలో నిర్మించుకోవాలని అంతకంటే ఎక్కువ స్థలంలో నిర్మిస్తే డబ్బులు మంజూరు చేయబడవని వివరించారు. 5 లక్షల లోపు ఇల్లు నిర్మాణం ఏవిధంగా అవుతుందో లబ్ధిదారులకు ఇందిరమ్మ మోడల్ ఇళ్లు చూపించాలని తెలిపారు. నిర్మాణ పనులు జరిగే కొద్ది ప్రతి సోమ వారం యం.బి. అప్లోడ్ చేస్తే అదేరోజు సాయంత్రం లోపు లబ్ధిదారుని ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా భూ భారతి చట్టం 2025 పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ పై మాట్లాడుతూ ప్రభుత్వం ఏప్రిల్ 30 వరకు తుది గడువు ఇచ్చిందని, ఎట్టి పరిస్థితుల్లోనూ మరోమారు ఎల్ఆర్ఎస్ గడువు పెంచదని అందువల్ల గడువులోపు ఎల్ఆర్ఎస్ పూర్తి క్రమబద్ధీకరణ పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో ఒక పూర్తి నియోజకవర్గం, మరో 3 నియోజకవర్గాలు ఉన్నాయని తెలిపారు.

హమాలీల కొరత.. రైతన్న అవస్థలు

రైతులో మాట్లాడుతున్న తహసీల్దార్ ఎల్లన్న

చిన్న చింతకుంట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : రైతన్న తాము పండించిన వరి ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి అక్కడ నాలుగైదు రోజులపాటు ఆరబెట్టి వరి ధాన్యాన్ని తూకాలు వేసేందుకు హమాలీలు కొరత కారణంగా తూకాలు నిదానంగా జరుగుతున్నాయని రైతన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.మండలంలో లాల్‌కోట, పల్లమర్రి, పర్దిపూర్, నెల్లికొండి, చిన్న చింతకుంట, అల్లిపూర్, కురుమూర్తి, కౌకుంట్ల మండలంలో అప్పంపల్లి, తిరుమలాపూర్, ముచ్చింతల గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. కానీ సరైన హమాలీలు లేక తూకాలు నిదానంగా జరుగుతున్నాయి. ప్రభుత్వం గన్ని బ్యాగులు పూర్తిస్థాయిలో అందించిన కొంత లారీల కొరత ఉండటంతో మండల తహసిల్దార్ ఎల్లన్న సంబంధిత జిల్లా అధికారులతో చర్చించి ఆయా కొనుగోలు కేంద్రాలకు లారీలను సమకూర్చారని రైతులు తెలిపారు. సాయంత్రం అయిందంటే చాలు ఈదురు గాలులు, వర్షపు జల్లులతో వరికుప్పల వద్ద రైతులు అష్టకష్టాలు పడుతూ తమ ధాన్యాన్ని తడవకుండా ప్లాస్టిక్ కవర్లను కప్పడానికి నానా తంటాలు పడుతున్నారు. అక్కడక్కడ కొనుగోలు కేంద్రాల వద్ద బీహార్‌కు చెందిన కూలీలు వరి ధాన్యాన్ని తూకాలు చేసి లారీల ద్వారా ధాన్యాన్ని తరలిస్తున్నారు. పూర్తిస్థాయిలో కూలీలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో సరిపడా కూలీలు లేక తూకాలు నిదానంగా జరుగుతున్నాయి. ప్రభుత్వం 20 రోజుల్లో వరి ధాన్యాన్ని తూకాలు పూర్తి చేసి సంబంధిత గోడౌన్లకు పంపించాలని ఆదేశాలు ఉన్నాయని, అంతలోపు వరి ధాన్యం తూకాలు పూర్తి చేయాలంటే పూర్తిస్థాయిలో హమాలీలు ఉండాల్సిందే త్వరగా వరిధాన్యం తూకాలు జరగాలంటే రైతులు, అధికారులు సమన్వయంతో హమాలీలను సమకూర్చుకుంటేనే ధాన్యం కొనుగోళ్ళను పూర్తి చేయవచ్చు.

అభివృద్ధి కార్యక్రమాల అమలులో

నిర్లక్ష్యానికి తావు లేదు

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

- వేసవిలో తాగు నీటి సమస్య రాకుండా పరిష్కరించాలి
- ధాన్యంకు రశీదు ఇవ్వాలి
- పెండింగ్ పర్యాటక అభివృద్ధి పనులు పూర్తి చేయాలి
- సిఎంఆర్ బకాయిలు మిల్లర్ల నుండీ రికవరీ చేయాలి
- సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరైన ఎమ్మెల్యేలు యెన్నం, జిఎంఆర్, కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో , ఏప్రిల్ 22 ప్రభాతవార్త: ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక ,సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లికృష్ణారావు అధికారులను ఆదేశించారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో, జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటకశాఖ,సాంస్కృతిక శాఖ మంత్రి తాగునీటి సరఫరా,ధాన్యం కొనుగోలు,పర్యాటక అభివృద్ధి పనులు,గ్యాస్ సబ్సిడీ తదితర అంశాలు సమీక్షించారు. వేసవిలో తాగునీటి సరఫరా పరిస్థితిపై సమీక్షించారు. జిల్లాలో హాబిటేషన్‌లు, పట్టణ ప్రాంతాలలో త్రాగు నీరు సరఫరాపై మిషన్ భగీరథ అధికారులు వివరించారు. మంత్రి మాట్లాడుతూ రిజర్వాయర్లలో నీటి నిల్వలకు ఇబ్బంది లేదని, నిర్వహణలో కొన్ని లోపాలు ఉన్నవని, వాటిని పరిష్కరించి వేసవిలో తాగునీటి సరఫరాలో ఇబ్బందిలేకుండా చూడాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితిలో తాగునీరు సరఫరా చేసేందుకు రాష్ట్రముఖ్యమంత్రి జిల్లాకలెక్టర్లకు కోటి రూపాయలు నిధులను మంజూరు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఇంకా అదనంగా త్రాగునీటి సరఫరాలో సమస్యలుంటే శాసనసభ్యుల ఎస్‌డిఎఫ్ నిధులు కూడా వినియోగించుకోవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. ధాన్యం కొనుగోలుపై సమీక్షించారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే నిర్ణీత తేమశాతం, నాణ్యతా ప్రమాణాలు ఉన్న ధాన్యం తూకం వేసిన వెంటనే కొనుగోలు చేసిన ధాన్యం పరిమాణం ననుసరించి రశీదు అంద చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ వందశాతం అమలు చేయాలని ఆదేశించారు. రైతులు ధాన్యంను మిల్లులకు రవాణా చేసుకుని పడిగాపులు పడకుండా కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మిల్లులకు పంపించాలని ఆదేశించారు ఎట్టి పరిస్థితిలో తేమ, తాలు పేరిట తరుగు తీయవద్దని స్పష్టం చేశారు. గత రబీలో మిల్లర్లు వడ్లు మిల్లింగ్ చేసి బియ్యం డెలివరీ చేయకుండా అమ్ముకున్న మిల్లర్ల నుండి 150 కోట్ల మేర బకాయిలు రికవరీ చేయాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రత్యేక అధికారులను నియమించి కొనుగోళ్లు పర్యవేక్షణ చేయాలని సూచించారు మార్కెట్ యార్డుల వద్ద నిధులతో అదనంగా టార్పాలిన్‌లు కొనుగోలు చేయాలని, వర్షం పడితే ఒక్క ధాన్యం గింజ తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మార్కెట్ యార్డులలో రైతులకు త్రాగునీరు, టాయిలెట్లు, షెడ్డు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు నిర్వాహకులు అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్ళు సాఫీగా నిర్వహించేలా సమీక్షించి ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌కు సూచించారు ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌కు రూ.500 లు సబ్సిడీ అందచేస్తుందని,పేరు,ఆధార్ నెంబర్,రేషన్ కార్డు లో తప్పుల వలన అర్హులు మిస్ అయ్యారన్నారు. 200 యూనిట్ లోపల విద్యుత్ వినియోగించుకునే వారికి జీరో బిల్లు రాకుంటే వాటిని కూడా సరి చేయాలని సూచించారు. 15 రోజుల్లో ప్రోఫోర్మా రూపొందించి అర్హులైన వారు ఉంటే జాబితా రూపొందించి డేటా తయారు చేయాలని సూచించారు.నూతన రేషన్ కార్డులు కూడా అంద చేయనున్నట్లు ఆయన తెలిపారు జిల్లాలో పర్యాటక అభివృద్ధి పనులు సమీక్షించారు.ప్రభుత్వం మంజూరు చేసిన పనులు వెంటనే చేపట్టాలని అన్నారు పిల్లల మర్రిలో, కోయిల్ సాగర్ లో ప్రభుత్వం మంజూరు చేసిన పనులు వెంటనే టెండర్ పిలిచి చేపట్టాలని ఆదేశించారు. శిల్పారామంలో ఉన్న ఆడిటోరియంలో సౌండ్ ప్రూఫ్ కు ఎస్టిమేట్ వేయాలని పర్యాటక అభివృద్ధి శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మన్యంకొండలో వారిత హోటల్, కళ్యాణ మండపం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు..ట్యాంకుబండ్ నెక్లెస్ రోడ్డు, ఐలాండ్ పనులు రీ ఎస్టిమేట్ చేయాలని ఆదేశించారు. మహబూబ్ నగర్‌లో నిర్మాణంలో ఉన్న టూరిజం హోటల్ పనులు ప్రగతి సమీక్షించారు ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ శిల్పారామంలో నాడు బలవంతంగా ప్లాట్లను ఓనర్స్ ద్వారా తీసుకున్నారని , ప్లాట్లు శిల్పారామానికి అవసరమైతే తీసుకుని నష్టపరిహారం ఇవ్వాలని, శిల్పారామానికి అవసరం లేకపోతే వెంటనే ప్లాట్లను తిరిగి ఓనర్స్ అప్పజెప్పాలని ఆయన అధికారులను ఆదేశించారు. రెవెన్యూ భూములు అని అధికారులు చెప్పగా గత 15 సంవత్సరాల క్రితం లే ఔట్ చేసినప్పుడు రెవెన్యూ అధికారులు ఎందుకు ఊరుకున్నారని ఆయన ప్రశ్నించారు. వెంటనే మంత్రి కల్పించుకుని వారం రోజుల్లోపు శిల్పారామం ప్లాట్ల విషయంలో ఫిజికల్‌గాను రికార్డు రూపంలోను నివేదిక ఇవ్వాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. రూ. 48.99 కోట్లతో పెద్ద చెరువు దగ్గర ఐస్ లాండ్, సుందరీకరణ, నెక్లెస్ రోడ్ నిర్మాణం చేపట్టేందుకు గతంలో ఎస్టిమేట్స్ చేయగా రూ.7 కోట్ల పనులు పూర్తి చేయడం జరిగిందని, బిల్లులురాని కారణంగా అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, స్థానిక ఎమ్మెల్యేతో కలిసి రీ ఎస్టిమేషన్ తయారు చేసి, 3 వారాల్లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎంతో ఖర్చు చేసి శిల్పారామం నిర్మించారని, కానీ ఫంక్షన్ హాలు నిరుపయోగంగా ఉందని దానిని ఉపయోగించుకోవాలంటే సౌండ్ ప్రూఫ్ కావాలని, మొన్న ఉగాది వేడుకలు నిర్వహించిన సందర్భంగా సౌండ్ ప్రూఫ్ లేకపోవడం చేత ఇబ్బందులు కలిగినట్లు చెప్పారు. శిల్పారామంలో సౌండ్ ప్రూఫ్ కోసం ఎస్టిమేట్స్‌ను వెంటనే తయారు చేసి నివేదిక ఇవ్వాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. మన్యంకొండ దగ్గర నిర్మించే హోటల్‌లో అన్ని రకాల వసతులు కల్పించాలని ఆయన కోరారు. దేవరకద్ర శాసన సభ్యులు జి.మధు సూదన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో తాగునీటి పనులు, కోయిల్ సాగర్ పర్యాటక పనులు చేపట్టాలని సూచించారు.



సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

అధికారం కోసం వెంపర్లాడుతున్న కేసీఆర్ కుటుంబం

- భూత్పూర్ భూభారతి అవగాహన సదస్సులో మంత్రి జూపల్లి విమర్శ

జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి,ఎమ్మెల్యే జీఎంఆర్,కలెక్టర్ విజయేంద్ర బోయి

సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

భూత్పూర్,ఏప్రిల్ 22,ప్రభాత వార్త : అధికారం కోల్పోయిన మాజీ సీఎం కేసీఆర్ తిరిగి అధికారం చేపట్టేందుకు తహ తహలాడుతూ అధికారం కోసం వెంపర్లాడుతున్నారని రాష్ట్ర ఎక్సైజ్,టూరిజం.సాంస్కృతికశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు.తెలంగాణలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలో నెట్టిందని,గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పలు రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తూ,పలు శాఖల ప్రక్షాళనలో భాగంగా సంస్కరణలు చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడుపుతున్నారన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రానికి,దేశానికి కాంగ్రెస్సే శ్రీరామరక్ష అని మంత్రి జూపల్లి అన్నారు.మంగళవారం భూ త్పూర్ పట్టణ కేంద్రంలోని కేవీఎన్ ఫంక్షన్ హాల్‌లో మండల రెవెన్యూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం అవగాహన సదస్సును జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు.అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టి ధరణిలో లోపాల కారణంగా అసలైన భూయజమానికి న్యాయం జరగలేదని, అందుకే సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చారని,దీని వల్ల భూహక్కు చట్టం పకడ్బంధీగా అమలయ్యే అవకాశముందని పేర్కొన్నారు.భూభారతి వల్ల స్థానికంగా మండల స్థాయిలో తహసిల్దార్, జిల్లా స్థాయిలో ఆర్డీఓ,కలెక్టర్ పరిష్కరించ వచ్చని అన్నారు.భూభారతిలో ఇచ్చిన ఫిర్యాదులకు 30రోజుల్లోనే పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

ధరణి వల్ల బాగు పడింది బీఆర్ఎస్సే:

దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)

తమ స్వప్రయోజనాల కోసం ధరణి దరిద్ర్యాన్ని ప్రజల నెత్తిన పెట్టిన ఘనత గత పాలకులదేనని,ధరణి చట్టాన్ని తమ చుట్టాలుగా మార్చుకుని ప్రభుత్వ భూముల్ని కొల్గగొడుతూ కోట్లు దండుకున్నారని భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) అన్నారు.లోపభూయిష్టమైన ధరణిని బంగాళాఖాతంలో పడేస్తానని నాడు సీఎం రేవంత్‌రెడ్డి అన్నారని,అన్నమాట ప్రకారమే ధరణి స్థానంలో భూభారతిని ప్రవేశపెట్టి దానికి చట్టబద్ధత కల్పించి పకడ్బంధీగా అమలు చేస్తున్నారన్నారు.భూభారతి వల్ల భూహక్కు చట్టాన్ని భూమున్న ప్రతి ఒక్కరూ పొందవచ్చని పేర్కొన్నారు.ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్,బీజేపీలు పనికట్టుకుని అర్థంపర్థంలేని విమర్శలు చేస్తూ ప్రజల్ని తప్పుతోవపట్టిస్తున్నారని అన్నారు.రాష్ట్రానికి చెందిన ఇద్దరు బీజేపీ మంత్రులు రాష్ట్రానికేం ఒరగబెట్టారని ఎద్దేవా చేశారు.రుణమాఫీపై తలాతోకలేని విమర్శలు చేస్తున్నారని,భూత్పూర్ మండలంలో రెండు లక్షల లోపు రుణం కల్గిన దాదాపు 5200మంది రైతులకు రు.40.66కోట్ల రుణమాఫీని కల్పించినట్లు తెలిపారు.క్వింటాల్‌కు రు.500ల బోనస్ ఇస్తూరు.3కోట్లు వెచ్చించినట్లు చెప్పారు.రైతు భరోస కింద భూత్పూర్ మండలంలో రు.11కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు.

వంద సీట్లు మావే :

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయపరంపర కొనసాగుతుందని,100సీట్లు కాంగ్రెస్ గెలుచుకుంటుందని ఎమ్మెల్యే జీఎంఆర్ పేర్కొన్నారు.కేసీఆర్ సీఎం కావడం చారిత్రాత్మకం అంటూ మాజీ కేటీఆర్ ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు.

జూన్ 2నుంచి బీఆర్ఓ వ్యవస్థ పునరుద్ధరణ :

రాష్ట్రంలో గత ప్రభుత్వం రద్దు చేసిన వీఆర్ఓ వ్యవస్థను వచ్చే జూన్ రెండో తేది నుంచి సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ధరిస్తారని ఎమ్మెల్యే జీఎంఆర్ స్పష్టం చేశారు.దీంతో గ్రామ పాలన వ్యవస్థ గాడిన పడుతుందన్నారు.

భూత్పూర్ భూబాగోతాన్ని బయట పెడతా :

భూత్పూర్-అమిస్తాపూర్‌లలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైనట్లు తమ దృష్టికి వచ్చిందని,ఇక్కడ జరిగిన భూబాగోతాన్ని త్వరలో బయటపెడతానని ఎమ్మెల్యే జీఎంఆర్ అన్నారు.ధరణిలోని లొసగుల్ని అడ్డం పెట్టుకుని వేలాది ప్రభుత్వ భూముల్ని కొందరు స్వార్థపరులు ఆక్రమించుకుని అనుభవిస్తున్నారని పేర్కొన్నారు.

భూభారతి వల్ల మేలు

జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి వల్ల రైతులు,భూహక్కుదారులకు చాలా మేలు జరుగుతుందని సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి స్పష్టం చేశారు.పాసు పుస్తకాలలో ఏవైనా పొరపాట్లు దొర్లితే సరిచేసుకునే అవకాశముందని పేర్కొన్నారు.మండల స్థాయిలో తహసిల్దార్,నియోజకవర్గ స్థాయిలో ఆర్డీఓలు,జిల్లా స్థాయిలో కలెక్టర్లు భూభారతిలో వచ్చిన ఫిర్యాదుల్ని పరిష్కరించే ఆస్కారముందని అన్నారు.ఈ సదస్సులో జాయింట్ కలెక్టర్ మోహన్‌రావు, ఆర్డీఓ నవీన్,భూత్పూర్ తహసిల్దార్ జయలక్ష్మి,డీటీ గీతతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మొల్గర నర్సింహ్మారెడ్డి,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావులపల్లి మొల్గర నర్సింహులు,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియా నాయక్,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మమ్మ,మండల కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు,పట్టణ అధ్యక్షుడు ఆగిరి రవితో పాటు పార్టీ జిల్లా నాయకుడు అనిల్‌రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు బోరింగ్ నర్సింహులు,గడ్డం ఎల్లప్ప,బజారు పరుశురాం,వడ్డె శ్రీనివాసులు,టీవీ రెడ్డి,నర్సింహులు,వెంకటేష్,శివరాములు,కోరె పవన్,కొండన్న,దెంది లక్ష్మీకాంత్‌రెడ్డి,కిట్టురెడ్డి,రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి సహకరించిన రాష్ట్రమంత్రి జూపల్లి,ఎమ్మెల్యే జీఎంఆర్‌లను మండల ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు పూలమాలలు,శాలువలతో సత్కరించారు.అవగాహన సదస్సులో జిల్లా సాంస్కృతికి సారథి కళాబృందం ఆలపించిన పలు గీతాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ప్రముఖ కవి,గాయకుడు గుముదాల చక్రవర్తిగౌడ్ సదస్సుకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.



అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాల కార్యక్రమం

మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి

మల్దకల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మల్దకల్ మండలం ఏల్కూర్ గ్రామం అంగన్వాడీ కేంద్రం నందు పోషణ పక్షోత్సవాల కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ గర్భిణి స్త్రీల ఆరోగ్యంపై వెయ్యి రోజుల ప్రాముఖ్యతను గురించి చర్చించడం జరిగింది. తల్లిబిడ్డల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, గర్భిణీ స్త్రీలు ప్రసవ సమయం వరకు ఖచ్చితమైన బరువు క్రమంగా పెరుగుదల ఉండేలా శ్రద్ధ చూపడం, బిడ్డ పుట్టినప్ప టినుంచి 6నెలలవరకు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టించడం 6నెలల తరువాత నుండి అనుబంధ పోషకాహారం మెదలు పెట్టడంతో పాటు 2సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించడం, పరిశుభ్ర తలు పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించడమైంది. చిన్నారుల బరువులు ఎత్తులు చూస్తూ పెరుగుదల పర్యవేక్షణను పరిశీలించడమైంది. పోషణలోపం గల చిన్నారులను గుర్తించి బాలామృతం ప్లస్‌తో ఫీడింగ్ ప్రోగ్రాం కొనసాగించడం జరుగుతుందని వివరించడం అయింది. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించడమైంది. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి అంగన్వాడీ టీచర్లు షమీమ్,సునీత ,హేమలత గర్భిణీ స్త్రీలు ,బాలింతలు, కిశోర బాలికలు ,చిన్నారులు పాల్గొన్నారు.

కెటిదొడ్డి మహాత్మ జ్యోతిబాపూలే ఇంటర్ విద్యార్థుల విజయ దుందుబి

కెటిదొడ్డి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా ర్యాలంపాడు రిజర్వాయర్ సమీపంలో ఉన్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్ క్వార్టర్స్‌లో కెటిదొడ్డి మహాత్మ జ్యోతిబాపూలే కళాశాలలో మంగళవారం ఇంటర్ ఫలితాలలో సెకండీయర్‌లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 97 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 984 సి.బాలరాజుకు, బైపీసీ విభాగంలో 961 మార్కులతో రాణించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 443 మార్కులు ఎల్. ఈరన్న, బైపీసీ విభాగంలో 418 మార్కులతో అనీంద్ర, క్యాసారం, అదేవిధంగా ద్వితీయ సంవత్సరం ఏసిపి విభాగంలో 952 మార్కులతో కిషోర్, మొదటి సంవత్సరం ఏసిపి విభాగంలో 476మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు, వైస్ ప్రినిపల్ బి. సుధాకర్, అధ్యాపక బృందం విద్యార్థులు సాధించిన విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ప్రజల భద్రత కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

నారాయణ పేట డిఎస్పీ ఎన్.లింగయ్య

మక్తల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : ప్రజల భద్రత, శాంతి భద్రత పరిరక్షణకే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని, ప్రజలందరూ అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉంటూ అనుమానితుల వివరాలను తమకు అందించాలని నారాయణపేట డిఎస్పి ఎన్.లింగయ్య అన్నారు. మక్తల్ పట్టణంలోని బురాన్ గడ్డ, రెడ్డి నగర్, ఆజాద్‌నగర్ ఏరియాల్లో మంగళవారం తెల్లవారుజాము నుంచి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలో దాదాపు 75 మంది పోలీసులు ఏడు బృందాలుగా విడిపోయి దాదాపు 350 ఇండల్లో సోదాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా తనిఖీలు నిర్వహించి, సరైన పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలతో నేరస్తులు దొంగతనాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి తప్పించుకునే అవకాశం ఉందన్నారు. అపరిచిత వ్యక్తులకు ఇండ్లను అద్దెకు ఇవ్వకూడదని డిఎస్పి అన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని అన్నారు. కాలనీలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సిఐ రామ్‌లాల్, ఎస్సైలు వై. భాగ్యలక్ష్మిరెడ్డి, అశోక్ బాబు, నవీద్, కృష్ణంరాజు, రాముడు, రాజశేఖర్, శివశంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పుడమి ఫౌండేషన్ లోగో ఆవిష్కరణ

మక్తల్ టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: స్థానిక మక్తల్ పట్టణంలో ఏప్రిల్ 22 ధరిత్రి దినోత్సవ సందర్భంగా పుడమి ఫౌండేషన్‌ను స్థాపించారు. పుడమి ఫౌండేషన్ లోగో ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా పశ్చిమాద్రి విరక్తమఠ సంస్థాన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సిద్ధ లింగ స్వాముల చేతులమీదుగా లోగోను ఫౌండేషన్ చైర్మన్ వెంకటపతి రాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ పుడమి ఫౌండేషన్ మక్తల్ మరియు పట్టణ పరిసర ప్రాంతాలలో నిరుపేదలకు అనాథలకు బడి బయట ఉన్న బాల కార్మికుల నిర్మూలనకు అలాగే నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం వారి కుటుంబాలను కాపాడుకునే దిశగా అడుగులు వేస్తూ ఉండడానికి ఈరోజు నాంది పలుకుతుందని పుడమి ఫౌండేషన్ చైర్మన్ వెంకటపతి రాజు అన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ ఇతర గ్రామాల నుంచి నాయకులు వచ్చి పుడమి ఫౌండేషన్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ఛైర్మెన్ జుట్ల హనుమంతు, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జుట్ల సుదర్శన్ కుమార్, గోలపల్లి అక్షయ్ కుమార్ తేజ, బాయికాడి రాజశేఖర్ రెడ్డి, మహేష్ సాగర్ , బ్యాగరి సురేష్ , మద్దిలేటి, పృథ్వీరాజ్ , లీగల్ అడ్వైజర్ కవిత, కేఎన్ పీఎస్ నాయకులు లింగన్న, నరసింహులు,వివిధ సంఘాల నాయకులు, అన్ని పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఈనెల 24న బీసీ స్టడీ సర్కిల్ లో జాబ్ మేళ

జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక

గద్వాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు గద్వాల, హైదరాబాద్ కంపెనీలో ఉపాధి కల్పించుటకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారిణి డాక్టర్ ఎం.ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగులు 18 నుండి 35 సంవత్సరాల వయసు ఉండి ఎస్ ఎస్ సి, ఇంటర్, ఏదైనా డిగ్రీ అర్హత కలిగినవారు ఈ నెల 24వ తేదీన బిసి స్టడీ సర్కిల్ గద్వాల నందు ఉదయం గం.11:00 ల నుండి మధ్యాహ్నం గం.2:00 గంటలకు వరకు జరిగే జాబ్ మేళాలో పాల్గొనవలెనని తెలిపారు. నవభారత్ ఫర్టి లైజర్స్(వినూత్న) కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడునని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఈ ప్రకటన ద్వారా కోరారు.

994 మార్కులు టీమ్రీస్ విద్యార్థిని ముస్కాన్ బేగం

గద్వాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : తండ్రి కారు డ్రైవర్ తల్లి ముంతాజ్ బేగం సాధారణ గృహిణి పెరిగింది పక్కా పేదరికంలో, అయితే ప్రతిభ చాటుకు ఇవేవీ అడ్డంకులు కావని నిరూపించింది. ముస్కాన్ బేగం గద్వాల పట్టణం రాఘవేంద్ర కాలనీకు చెందిన కారు డ్రైవర్ అచ్చుగట్ల దౌలత్ కూతురైన ముస్కాన్ బేగం మంగళవారం వెలువడిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 1000/994 (బైపిసి, ఇంగ్లీష్ మీడియం) మార్కులు సాధించి రాష్ట్రస్థాయి టాపర్లలో ఒకరిగా నిలిచారు. చిన్నప్పటి నుండే చదువుల్లో చురుకైన విద్యార్థి ఉన్న ముస్కాన్ 1 నుండి 10వ తరగతి వరకు స్థానిక ప్రభుత్వ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో చదివి 9.2 గ్రేడ్ ను సాధించిది. ఇంటర్మీడియట్ గద్వాలలోని ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (టిఎంఆర్ఐఈఎస్,ఇంగ్లీష్ మిడియం)లో చదివి అద్భుత ఫలితాలతో తన కళాశాల, కుటుంబంలో ఆనందాన్ని నింపింది.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

వి.రజని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి

మొక్కలు నాటుతున్న జిల్లా సేవ అధికారి అధికారి రజని

పెబ్బేరు,ఏప్రిల్22 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి.రజని అన్నారు. మంగళవారం పెబ్బేరు మండల కేంద్రంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు 1970 నుండి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న ధరిత్రి దినోత్సవం జరుపుకుంటున్నామని తెలియజేశారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశమైన చట్టాలను వివరించడంలో భాగంగా పోక్సో యాక్ట్ బాల్యవివాహాల చట్టం మోటార్ వెహికల్ యాక్ట్ బాల కార్మికుల చట్టం సైబర్ క్రైమ్స్ గురించి తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు.ధరిత్రిదినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణంలో మొక్కను నాటి ఆ మొక్క కు ధరణి అని నామకరణం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ఎయిడ్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

కొత్త భూ భారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం

◆ జూన్ 2 నుండి భూ సమస్యల కొరకు గ్రామాలలో దరఖాస్తులు ◆ అవగాహన సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ

సదస్సులో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ

అవగాహన సదస్సులో పాల్గొన్న రైతులు, ప్రజలు

ఇటిక్యాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: భూమితో మనుషులకు అన్ని ముడి పడిపోయాయని భూ సమస్యలతో రైతుల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన 2025 భూభారతి కొత్త చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి మేలు జరుగుతుందని నెల రోజుల తర్వాత వచ్చే జూన్ 2వ తేదీ నుండి గ్రామాలలో దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ అన్నారు. మంగళవారం ఇటిక్యాల మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయ ముందు ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం2025 పై తాహసిల్దార్ వీరభద్రప్ప అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు భూ వివాదాలు లేకుండా, రైతులకు భూమిపై పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూ భారతి ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. భూ పరిపాలన వ్యవస్థ అనేక దశల్లో అభివృద్ధి చెందిందన్నారు. అక్బర్ హయాంలో భూముల కొలతలు, పన్నుల విధానాలు, 1923లో మొట్టమొదటి భూ సర్వే జరిగిందని, 1971లో పట్టాదారు పాస్‌బుక్‌లు, 1978లో ఆర్ఓఆర్ చట్టం, 1989లో కొత్త నిబంధనలు. అమలయ్యాయని అన్నారు. 2020 లో ధరణి పోర్టల్ ప్రారంభించగా, లోపాల నేపథ్యంలో 2025లో భూ భారతి చట్టం ద్వారా భూహక్కులకు మరింత రక్షణ కల్పించనున్నట్టు తెలిపారు. గతంలో ఉన్న ధరణి వ్యవస్థకు బదులుగా భూ భారతి చట్టం రైతులకు, భూమి యజమానులకు భద్రతతో పాటు పారదర్శకతను కలిగించేలా రూపొందించబడిందని తెలిపారు. ఈ చట్టాన్ని ఈనెల 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి భూభారతి పోర్టల్ ను ప్రారంభించారని భూమి సంబంధిత రికార్డుల్లో తప్పుల సవరణ, సర్వే మ్యాప్ తయారీ, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, వారసత్వ హక్కుల నమోదు వంటి అనేక అవసరాల కోసం ప్రజలు ఇకపై భూ భారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేయవచ్చని ప్రజలకు వివరించారు. ఈ చట్టం ప్రకారం,రైతులు తమ భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్,పేర్ల మార్పులు,భూమి స్వభావ మార్పులు వంటి సేవలను త్వరగా పొందొచ్చని తెలిపారు. సెక్షన్8 ప్రకారం సివిల్ కోర్టు డిక్రీలు, లోక్ అదాలత్, రెవెన్యూ కోర్టు, ప్రభుత్వ సీలింగ్ భూదాన పట్టాలు,ఇనాం ఒ.ఆర్.సి, 38ఈ, 13బి ధృవపత్రాలు వంటి వాటి ద్వారా జారీ కాబడిన ధృవపత్రములను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన వాటిని ఆర్డీవో పరిశీలించి, క్షేత్ర స్థాయిలో విచారించి, పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టం ప్రకారం భూమి సంబంధిత సమస్యల పరిష్కారానికి రెండు స్థాయిల అప్పీల్ వ్యవస్థ అమలులోకి వచ్చిందని తెలిపారు. సివిల్ కోర్టుకెళ్లాల్సిన అవసరం లేకుండా, నిర్ణీత కాలంలో తహసిల్దార్, ఆర్‌డిఓలు, కలెక్టర్లు నిర్ణయం తీసుకునే విధంగా ఈ కొత్త చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు.పాసు పుస్తకాలలో భూమి పటాలు,భూధార్ కార్డుల జారీ,భూ వివాదాల పరిష్కారానికి ఉచిత న్యాయ సలహా వంటి సేవలు భవిష్యత్‌లో రైతులకు మరింత లబ్ధిదాయకంగా నిలవనున్నాయని తెలిపారు. భూమి విలువకు అనుగుణంగా సమస్యల పరిష్కారం ఆర్డీఓ,జిల్లా కలెక్టర్ స్థాయిలో దశలవారీగా జరిగేలా భూ భారతి చట్టం అమలవుతోందని తెలిపారు.గతంలో ధరణి ద్వారా మన జిల్లాలో వచ్చిన 4వేలు దరఖాస్తుల్లో 3వేలు పరిష్కారమై, వేయి మాత్రమే పెండింగ్‌లో ఉండగా, భూభారతి చట్టంతో ఇవి త్వరగా పూర్తి అవుతాయని తెలిపారు. భూ భారతి చట్టంతో గ్రామాలలోని భూ సమస్యను పరిష్కరించుకోవచ్చునని సమస్యలున్న ప్రతి రైతు స్థానికంగా ఉండే తాహసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని రైతులందరికీ తెలియజేశారు. గ్రామ స్థాయిలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు త్వరగా పరిష్కరించడానికి అవకాశం కల్పిస్తామన్నారు.భూమి హక్కులను రక్షించడానికి, భవిష్యత్తులో భూమికి సంబంధించిన సమస్యలు రాకుండా ఉండేందుకు భూభారతి చట్టం ఎంతో ఉపయోగకరమని, రైతులు దీన్ని బాగా అర్థం చేసుకుని ఉపయోగించుకోవాలని తెలిపారు. తహసిల్దారు వీరభద్రప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ స్థానంలో కొత్తగా భూభారతి చట్టం తీసుకొచ్చిందని ఈ చట్టం ద్వారా ఇప్పటికే రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి సమస్యలు తొలగిపోనున్నాయని భూ పరిష్కారంలో కింది స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు తప్పు చేసిన గతంలో మాదిరి కాకుండా ప్రస్తుతం ఈ చట్టంలో జిల్లాస్థాయిలోనే అప్పీల్ కి వెళ్లి సమస్యను పరిష్కరించుకునే అవకాశం ఉందని భూభారతి చట్టంపై రైతులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకొని రైతులు పరిష్కరించుకోవాలని సూచించారు. అదేవిధంగా మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో కొత్తగా భూభారత్ చట్టం తీసుకొస్తుందని ఈ చట్టం ద్వారా రైతులు భూ సమస్యలను సకాలంలో పరిష్కరించుకునే అవకాశం ఉందని యాసంగిలో రైతులు పండించిన వరిని. అలాగే కందులను కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పెద్దదిన్నె మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో భూ సమస్యలు చాలా ఉన్నాయని వివిధ రకాల భూ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని కొత్త చట్టం ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో అధికారులు పరిష్కారానికి మార్గం చూపాలన్నారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలో రైతులకు తెలియకుండా పత్రాలు సృష్టించి భూమి ఇతరులు రికార్డుల్లో ఎక్కించుకున్నారని అధికారుల దృష్టికి తెచ్చారు. సదస్సులో పలువురు రైతులు భూ సమస్యలపై అధికారులకు దరఖాస్తులు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఇటిక్యాల తహసిల్దార్ వీర భద్రప్ప, డిప్యూటీ తహసీల్దార్ నందిని, మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడప్ప,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కుమార్, ఎంపీడీవో అజార్ మొహినుద్దీన్, మండల వ్యవసాయ అధికారి రవికుమార్. ఆర్ఐలు మనోహర్, మదన్ మోహన్, తాసిల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్లు, గ్రామాల వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శి వెంకటనారాయణ, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, కొప్పుల ప్రభాకర్ రెడ్డి, సర్వారెడ్డి, వెంకటేష్ గౌడ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లు వెనక్కి తీసుకునే వరకు నిరసనలు

ఈ నెల 26న జరిగే బహిరంగ సభలో ముస్లింలు, ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

డిసిసి ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ

మాట్లాడుతున్న సిరాజ్ ఖాద్రి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకునే వరకు నిరసనలు చేపడుతామని డిసిసి ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మైనార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిరుపేదల ముస్లింల సంక్షేమం కోసం చాలామంది దాతలు వక్ఫ్ ఆస్తులు, భూములు అల్లా పేరుతో ఇస్తారని, ఈ వక్ఫ్‌లో కేంద్ర ప్రభుత్వం పెత్తనం ఎందుకని ప్రశ్నించారు. కేవలం ముస్లిం మైనార్టీలను అణగదొక్కడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని ఆరోపించారు. వక్ఫ్ బోర్డులో ఇతరులను ఏ విధంగా చేర్చుతారని అన్నారు. దేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టడానికి కింద ప్రభుత్వం ఈ చట్టం తీసుకొచ్చిందని అన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఈనెల 26వ తేదీన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో సాయంత్రం 7 గంటలకు జరిగే భారీ బహిరంగ సభకు ఉమ్మడి జిల్లాలోని ముస్లింలు, ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సభలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షులు మౌలానా ఖలేద్ సైఫుల్ల, ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి, అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ ఫయాజ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభకు ముస్లింలు అధిక సంఖ్యలో హాజరై వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా తమ నిరసన తెలియజేయాలని కోరారు. సమావేశంలో మైనార్టీ విభాగం అసెంబ్లీ అధ్యక్షులు ఫక్రుద్దీన్ ఖురేషి, మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షులు గులాం జహీర్, మాజీ కౌన్సిల్ ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శ్యామలను సన్మానించిన మర్రి దంపతులు

డాక్టర్ కలను నెరవేర్చుకున్న శ్యామల.. పేద విద్యార్థులకు అండగా ఎంజేఆర్ ట్రస్ట్

బిజినేపల్లి,ఏప్రిల్ 22 ప్రభాతవార్త:డాక్టర్ కావాలనే కలను నెరవే ర్చుకునేందుకు పేదింటి గిరిజన విద్యార్థికి ఎంజేఆర్ ట్రస్ట్ అండగా నిలవడంతో శ్యామల డాక్టర్ కలను నెరవేర్చుకుంది. ఎంజేఆర్ ట్రస్ట్ సహకారంతో ఎంబీబీఎస్ పూర్తి చేసిన గిరిజన విద్యార్థి కట్రావత్ శ్యా మలను మంగళవారం ట్రస్ట్ అధినేత,మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, జమున దంపతులు అభినందించి సన్మానించారు. ఊడుగుల కుంట తండాకు చెందిన కట్రావత్ పాండు నాయక్, చంది దంపతుల కూతురు శ్యామల నాలుగేళ్ల క్రితం ఎంబిబిఎస్ సీట్ సాధించింది. ఆర్థిక స్థోమత లేని ఆ కుటుంబం ఆర్థిక సహాయం కోసం దాతలను వేడుకొంది. సీటు సాధించిన విద్యార్థికి ఎంబీబీఎస్ పూర్తి అయ్యే వరకు చదివిస్తానని ఎంజేఆర్ ట్రస్ట్అధినేత,మాజీఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి హామీ ఇచ్చి ప్రతి సంవత్సరం ఫీజు చెల్లించి శ్యామల ఎంబీబీఎస్ పూర్తి అయ్యేవరకు అండగా నిలిచారు.ఇటీవల శ్యామల ఎంబీబీఎస్ పూర్తి కావడంతో తల్లిదండ్రులతోపాటు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దంపతులను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ట్రస్ట్ అధినేత మర్రిజనార్దన్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్యం ఉన్నతమైతే ఏదైనా సాధిస్తారని, పొందిన సహాయాన్ని తిరిగిసమాజానికి తమ దాతృత్వం ద్వారా చాటాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఎలాంటి సహకారానికైనా తనను సంప్రదించాలని, అండగా ఉంటానని హామీ ఇచ్చారు.పేద విద్యార్థులకు అండగా ఎంజేఆర్ ట్రస్ట్ ఎల్లవేళలా అండగా నిలుస్తుంది అని వివరించారు.

ఉత్తీర్ణత శాతంలో ముందంజలో ప్రభుత్వ జూనియర్ కళాశాల

మల్దకల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ విద్యార్థులు మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి ర్యాంకులు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి. కృష్ణ, అధ్యాపక బృందం వారికి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరంలో 93 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 76 మంది పాసై 82 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు, అదే విధంగా మొదటి సంవత్సరంలో 21 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ద్వితీయ సంవత్సరంలో కళాశాల టాపర్‌గా విశాలాక్షి బైపీసీ విభాగంలో 912 మార్కులు సాధించిన సందర్భంగా ఆ అమ్మాయికు ప్రత్యేక శుభాభివందనాలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఎంపీసీ విభాగంలో కళాశాల టాపర్‌గా 761 మార్కులు సాధించి వైశాలి మొదటి స్థానంలో నిలిచినట్లు, సిఈసి విభాగంలో సరిత 806 మార్కులు సాధించి మొదటి స్థానంలో ఉన్నట్టు వారు తెలిపారు. ఇక మొదటి సంవత్సరం ఫలితాల విషయానికొస్తే కళాశాల టాపర్ గా పుష్పావతి 357 మార్కులతో బైపీసీ విభాగంలో మొదటి స్థానంలో ఉన్నట్లు అదేవిధంగా ఎంపీసీ విభాగంలో శివప్రసాద్ గౌడ్ 333 మార్కులతో మొదటి స్థానంలో, సీఈసీ విభాగంలో నవీన్ 260 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించినట్లు తెలిపారు. వీరందరికీ అభినందనలు తెలియజేస్తూ మొదటి సంవత్సరంలో కొద్దిగా ఉత్తీర్ణశాల శాతం తగ్గినప్పటికీ వారిని కళాశాలకు ఇప్పటినుండి రెగ్యులర్‌గా రప్పించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి వారి ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపరచడానికి కూడా ప్రత్యేకంగా కృషి చేయనున్నట్లు వారు తెలపడం జరిగింది. అభినందించిన వారిలో అధ్యాపక బృందం రామాంజనేయులు గౌడ్, నరసింహులు మొదలగువారు ఉన్నారు.

ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే కృషి అభినందనీయం

150 పడకల ఆస్పత్రి స్థల ప్రాసీడింగ్స్ పూర్తి : వైద్యశాఖ

త్వరలోనే శరవేగంగా ఆస్పత్రి పనులు ప్రారంభం

: మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మక్తల్ టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 916, 917 సర్వే నంబర్‌లో 150పడకల ఆసుపత్రి స్థలాన్ని పరిశీలించి అక్కడే నిర్మాణం చేపట్టాలని గత కొన్ని మాసాల నుండి ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి చ

పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి

● పియు పిజీ కళాశాల ప్రిన్సిపాల్ డా.మధుసూదన్ రెడ్డి

మాట్లాడుతున్న మధుసూదన్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్22, ప్రభాతవార్త: యువత పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని పాల మూరు విశ్వ విద్యాలయ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా. మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్‌లో సీనియర్స్ స్టూడెంట్స్ జూనియర్ స్టూడెంట్స్‌కి ఫ్రెషర్స్ పార్టీ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.మధు సూదన్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ డా.ఎం. కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని ఇక్కడ ఉన్నటువంటి హాస్టల్ ఫెసిలిటీ లైబ్రరీ ఫెసిలిటీనీ సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలను సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, పోటీ పరీక్షలకు సిద్ధంగా ఉండాలని కోరారు. అదేవిధంగా డిపార్ట్మెంట్ విభాగ అధిపతి బండారు సురేష్ మాట్లాడుతూ మ్యాథమెటిక్స్ సబ్జెక్ట్‌లో ప్రావీణ్యంను సంపాదించి వివిధ రంగాలలోఉన్నతంగాఎదగాలని విద్యార్థులను కోరడం జరిగింది. ముఖ్యంగా విద్యార్థులు క్రమశిక్షణ తో మెలగాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో నాగరాజు, డా. మధు, డా.రవీందర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

వరంగల్ సభను విజయవంతం చేయాలి

వాల్ రైటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

నవాబుపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: ఈనెల 27న వరంగల్ లో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గ్రామాల నుంచి పెద్దఎత్తున ప్రజలు హాజరై విజయవంతం చేయాలని టిఆర్ఎస్ మాజీ ఎంపీపీ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం గ్రామంలో వాల్ రైటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులకు కార్యకర్తలకు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ, బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందించాలని గుర్తు చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి కర్రోళ్ల శ్రీనివాసులు పార్టీ నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, తిరుపతయ్య, శేఖర్‌రెడ్డి, బాలకిష్టయ్య, అంజి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు పారిశుద్ధ్య కార్మికులకు బట్టల పంపిణీ

బాలానగర్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త: బిఆర్ఎస్ యువ నాయకులు, తమ అభిమాన నేత చించోడు అభిమన్యు రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు మహిళలకుచీరలు,మగవారికి దుస్తులు ఇవ్వడం జరుగుతుందని బాలానగర్ మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల పారిశుద్ధ్య కార్మికులందరూ బుధ వారం బాలానగర్ మండల కేంద్రంసమీపంలోని పెద్దాయపల్లి చౌరస్తాలో ఉదయం 9 గం.లకు జరగబోయే అభిమన్యురెడ్డి జన్మదిన వేడుకలలోపాల్గొని, వాటిని తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

ఉచితంగా వేసవి ఫుట్‌బాల్ శిక్షణ తరగతులు

పెబ్బేరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: పెబ్బేరు పట్టణ మండల పరిధిలోని వివిధ గ్రామాల తల్లిదండ్రులకు ప్రముఖులకు క్రీడాభిమానులకు క్రీడాకారులకు తెలియజేయడమేమనగా వేసవి సెలవుల్లో భాగంగా విద్యార్థులందరూ సమయాన్ని వృధా చేయకుండా, చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం కోసం శారీర మానసిక దృఢత్వం కోసం క్రీడా నైపుణ్యం పెంపొందించడం కోసం కెఎల్ఆర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేసవి ఫుట్బాల్ శిక్షణ తరగతులను మంచి నైపుణ్యం ఉన్న శిక్షకులతో విద్యార్థులకు ఫుట్బాల్ శిక్షణ ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. మంచి నైపుణ్యం ఉన్న విద్యార్థులకు క్రీడా సామాగ్రి కూడా ఉచితముగా ఇవ్వడం జరుగుతుంది, కావున విద్యార్థి విద్యార్థినీల తల్లిదండ్రులు గమనించి ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సవినయంగా మనవి చేయడం జరుగుతుంది. ప్రారంభం 24 గురువారం. ఉ 6:008:00, సాయం కాలం 5:00, 7:00. స్థలం పిజెపి ఫుట్బాల్ క్రీడ మైదానం పెబ్బేరు.కె. కృష్ణ కుమార్ రెడ్డి స్టేట్ ఫుట్బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కేఎల్ఆర్ స్పోర్ట్స్ క్లబ్ పెబ్బేరు ఎండి అప్పర్ నిర్వాహకులు 9441189786,9948615293,8374047880,ఎవరైనా ఉచితంగా నేర్చుకునే విద్యార్థులు ఉంటే ఈ నెంబర్లకు సంప్రదించాలని కేఎల్ఆర్ స్పోర్ట్స్ నిర్వాహకులు కృష్ణ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

బిల్లులు మంజూరు చేయాలని వినతి

ధన్వాడచ ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ధన్వాడలో గత రెండేళ్ల క్రితం అంజయ్య పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. ప్రతి గల్లీలో ప్రతి వీధిలో అంజన్న సిమెంట్ రోడ్లుచ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. పదవిలో ఉన్న పాలకులు ఎవరు కూడా అభివృద్ధి పనులు చేయడంలో ముందుకు రాలేదు ఏ వార్డులో చూసిన ఏ వీధిలో చూసినా అంజన్న చేసిన అభివృద్ధి పనులు ఉన్నాయికానీ అభివృద్ధి పనులు చేసి రెండేళ్లు గడిచిపోయాయి కానీ నేటికీ బిల్లులు రావడం లేదు. లక్షల్లో బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. ఇదిలా ఉండగా ధన్వాడలోని అపస్ పల్లి వీధి ప్రజలు వాసనతో, మురుగుతో దోమల బారిన పడి బాధలు అనుభవించారు. సాంఘిక సంక్షేమ హాస్టల్‌నుంచి వచ్చే మురుగునీటితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఈ సమస్యను అంజన్న దృష్టికి తేవడంతో అండర్ గ్రౌండ్ పైప్‌లైన్ నిర్మాణ పనులు పూర్తి చేశారు. హాస్టల్ నుంచి ఎర్రగుంట్ల వెంకట్ రాములు ఇంటి వరకు అండర్ గ్రౌండ్ పైప్ లైన్ నిర్మాణ పనులు చేయడంతో ప్రస్తుతం ఆ వీధిలో మురుగువాసన దోమలు లేకుండా అయ్యాయి అండర్‌గ్రౌండ్ నిర్మాణ పనులు చేపట్టినఅంజన్నకు వీధి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అయితే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్లైన్ నిర్మాణ పనులు చేపట్టి డేండ్లు గడుస్తున్నా నేటికీ బిల్లులు రాకపోవడంతో మంగళవారం ఆవీధి ప్రజలు గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావును కలిసి వినతి పత్రం అందించారు.అంజన్నకు రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయించాలని వినతి పత్రంలో కోరారు.ఊరి అభివృద్ధిలో పదవులు అనుభవించిన పాలకులు ఏపని చేయకున్న అంజన్న వచ్చి అభివృద్ధి పనులు చేస్తే నేటికీ బిల్లులు రాలేదని ఆవీధి ప్రజలు వాపోయారు.అంజన్నకు రావలసిన పెండింగ్‌బిల్లులు వెంటనే మంజూరు చేయాలని గ్రామస్తులు అధికారులకు విన్నవించారు.

విద్యుత్ వైర్లు తగిలి ప్రమాదవశాత్తు బొలెరో దగ్ధం

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: మండల పరిధిలోని మల్కిమియాన్ పల్లి గ్రామ శివారులో ఈదులకుంట వెనక మంగళవారం అప్పన్నపల్లి గ్రామానికి చెందిన రైతు పశువుల కోసం గడ్డి కట్టలను లోడ్ వేసుకొని వెళ్తున్న బొలోరో వాహనానికి యాదిరెడ్డి ,బాల్‌రెడ్డి ఇద్దరి పొలాలకు మధ్యలో త్రీఫేస్ వైర్లు కిందికి ఉండడంతో డ్రైవర్ గుర్తించకుండా నడపడం వల్ల గడ్డిమోపులకు కరెంటు తీగలు తగిలి మంటలు వచ్చాయి వెంబడే గుర్తించిన డ్రైవర్ రాస్క శంకర్ గడ్డిమోపులను కింద పడేయడానికిబులోరాను అటు ఇటుతిప్పాడు అయినా మంటలు ఆరిపోకపోవడంతో వాహనాన్ని దిగి గడ్డిమోపులను కిందికి పడేసే ప్రయత్నం చేశాడు. ఎండలు తీవ్రంగా ఉండడంతో గడ్డి కట్టలు అంటుకొని బులోరా వాహనం తన కళ్ల ఎదుటే దగ్ధమైందని వాహన యజమాని చెప్పాడు.

మెడిసిన్ విద్యార్థికి ఆర్థిక చేయూత

వెల్దండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన మెడిసిన్ విద్యార్థిని కొమ్ము సింధూర మహబూబ్‌నగర్‌లోని ఎస్‌వీఎస్ కళాశాలలో వైద్య విద్య 4వసంవత్సరం అభ్యసిస్తోంది. నిరుపేదకుటుంబానికి చెందినకొమ్ము సింధూరకు ప్రతి సంవత్సరం రూ.10 వేల చొప్పున కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ గతంలో రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేశారు. 4వ సంవత్సరానికి గాను కొమ్ము సింధూర తండ్రి కొమ్ము వెంకటయ్యకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకర్‌నాయక్,ఎండీఅలీ, గున్నెల్ల శ్రీనివాస్, మాజీఎంపీటీసీ భీమయ్యగౌడ్ ఉన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థి ప్రతిభ

నవాబుపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకు ప్రతిభ చాటిన మధ్యతరగతి కూలి బిడ్డ కూచూరు గ్రామానికి చెందిన ఇప్ప చెన్నయ్య కూతురు వర్షిత ప్రభుత్వ గురుకుల జూనియర్ కళాశాల బిజ్జారంలో మొదటి సంవత్సరం చదువుతూ రాష్ట్రస్థాయి ర్యాంకు రావడం గ్రామస్తులు ఇప్ప వర్షితకు అభినందనలు తెలియజేశారు. ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో చదివి పట్టుదలతో చదివి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. ఇప్ప వర్షిత ఇంటర్మీడియట్ ఫస్టియర్‌లో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి స్టేట్ ర్యాంక్ సాధించడం గ్రామానికి గర్వకారణం అని స్టేట్ ర్యాంకర్ వర్షిత తల్లిదండ్రులు ఇప్ప చెన్నయ్య, సువర్ణ దంపతులకు అభినందనలు వెల్లువెత్తాయి

ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో సత్తా చాటిన తక్కశిల గ్రామ విద్యార్థి

మానవపాడు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : తక్కశిల గ్రామం ఉండవెల్లి మండలం నరసింహ శంకరమ్మల కుమార్తె డి.స్వప్న అల్లంపూర్ గురుకుల బాలికల కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసింది. మంగళవారం వెలువడిన ఫలితాలలో 979 మార్కులు సాధించి బైపీసీలో కాలేజీ టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ప్రభాతవార్త సంప్రదించగా ఆ కాలేజీలో చక్కని వాతావరణముందని అధ్యాపకులు అందించిన సహకారం ఎంతో మరువలేనిదని, నీట్‌లో మంచి ర్యాంక్ సాధించి డాక్టర్ కావడమే నా లక్ష్యమని తెలిపింది. గ్రామానికి చెందిన స్వప్న మంచి మార్కులు సాధించడంతో గ్రామ పెద్దలు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఇంటర్ ఫలితాలలో "రిషి" జయకేతనం

ర్యాంకులు సాధించిన విద్యార్థులతో చైర్ పర్సన్ చంద్రకళ వెంకట్, అధ్యాపక బృందం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ ఫలితాలలో రిషి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అద్భుతమైన ఫలితాలు సాధించి పాలమూరు విద్యా ఖ్యాతిని పెంచారు. ఈ సందర్భంగా రిషి జూనియర్ కళాశాల చైర్ పర్సన్ చంద్రకళ వెంకట్ మాట్లాడుతూ ఇంటర్ ఫలితాలలో తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. తమ విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో మొదటి సంవత్సరం విభాగం నుంచి ఎంపిసి నందు భావన 468/470, 7 గురు విద్యార్థులకు 467/470 మార్కులు, బైపిసి లో మలిహ కహేకశ 438/440, 3 గురు విద్యార్థులకు 437/440 మార్కులు, ముగ్గురు విద్యార్థులకు 436/440 మార్కులు సాధించారు. అలాగే రెండవ సంవత్సరం విభాగం నుండి ఎంపీసీ నందు టి.మేఘన 993/1000, 5 గురు విద్యార్థులకు 990/1000 పైగా మార్కులు, బైపిసిలో మలిహతహనియత్ 992/1000 మార్కులు, ఐదుగురు విద్యార్థులు 990/1000 పైగా మార్కులు సాధించారని కళాశాల యాజమాన్యం తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్ పర్సన్ చంద్రకళ వెంకట్, అకాడమిక్ చీఫ్ అడ్వైజర్ వెంకటయ్య అభినందించారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ లక్ష్మారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డీన్ భూపాల్ రెడ్డి,ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి, రాఘవేంద్రరావు, అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో మరొకసారి జాగృతి విజయకేతనం

■ పేద విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించడమే మా జాగృతి లక్ష్యం : ప్రిన్సిపల్ అంబటి వినోద్ కుమార్

ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ అంబటి వినోద్ కుమార్

వనపర్తి క్రైమ్, ఏప్రిల్22 ప్రభాతవార్త: 2025 విద్యా సంవత్సరం ఇంటర్మియట్ పబ్లిక్ పరీక్షల యందు మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లో వనపర్తి జాగృతి కళాశాల విద్యార్థులు మరోసారి ప్రభంజనం సృష్టించారని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అంబటి వినోద్ కుమార్ మంగళవారం అన్నారు.జాగృతి కళా శాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి, ఉమ్మడి జిల్లా స్థాయి టాప్ మార్కులతో మరొకసారి ప్రభంజనం సృష్టించారని ఇంటర్ సెకండ్ ఇయర్ఎంపీసీలో ఎమ్.చరిత 1000మార్కులకుగాను 995 సాధించగా కే.భవ్య 992,బి.శ్వేత 989, డి.భవ్య శ్రీ 989, కే.మేఘన,988, జి.శ్వేత 988, వై.నర్మద 988 ఆర్.ప్రవళిక 988 సాధించారని అలాగే సెకండియర్ బైపీసీలో ఏ. జ్ఞానేశ్వరి 1000మార్కులకుగాను 988 సాధించగా. ఎమ్. గీతాంజలి 981 సాధించింది. సీఈసీలో బి.సురేష్ 957, యూ.సుమంత్ 951 మార్కులతోరాష్ట్రస్థాయి ర్యాంకులతో విజయధంకా మోగించారని వినోద్ కుమార్ తెలిపారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో 470 మార్కులకు గాను పి.లావణ్య 468 సాధించగా, కే.అపూర్వ 467, ఎన్.వేణుప్రసాద్ 467, సిహెచ్. అర్జున్ 466, టీ.పరుషరాముడు 464, బాలసిద్దార్థ 464, లాల్‌సింగ్ 464, త్యాగరాజు 463, నాగచైతన్య 463, వెంకట్ రాముడు 462,ఇంద్ర 462,శ్రీజ 462,నారీస్ సాహితి 461,రాంతేజ 461 రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. బైపిసిలో అర్చన 440 మార్కులకు గాను 433, నస్రీన్ భాను 432, అనుశ్న 432, వైష్ణవి 432 మార్కులను సాధించి మరొకసారి వనపర్తి జిల్లాలో సత్తాను చాటారు. అదేవిధంగా ఎంఈసి 487 సిఈసిలో ఎమ్. శ్రీలత 465,అశోక్ 461మార్కులతో ఉమ్మడిజిల్లా టాపర్లుగా నిలిచారని తెలియజేయుటకుఎంతో సంతోషిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ అంబటి వినోద్ కుమార్, యజమాన్య సభ్యులు భాస్కర్,శ్యామ్ కుమార్,సత్యనారాయణ బొకె,శాలువలతో సత్కరించి మెమెంటోలను అందించారు. మంచి ఫలితాలతో స్టేట్ ర్యాంకులను,ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఫస్ట్ ర్యాంకులను సాధిస్తూ ఉమ్మడి జిల్లాలో సంచలనాలు సృష్టిస్తున్న ఏకైక కళాశాల జాగృతికళాశాల అని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యజమాన్య సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కాలర్స్ విద్యార్థుల ప్రభంజనం

విద్యార్థులను అభినందిస్తున్న స్కాలర్స్ కళాశాల యజమాన్యం, సిబ్బంది

వనపర్తి క్రైమ్, ఏప్రిల్22 ప్రభాతవార్త: మంగళవారం ప్రకటించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ, సంవత్సరం ఫలితాల్లో బైపిసిలో వనపర్తి జిల్లా మొదటి,రెండవ, ర్యాంకులు సాధించిన స్కాలర్స్ విద్యార్థులు బైపిసి, గ్రూపులో ఎప్పటి లాగే స్కాలర్స్కే జిల్లా మొదటి,రెండవ, ర్యాంకులు సాధించారు. ద్వితీయ సంవత్సరం, బైపిసిలో బి. శిరీష 992 మార్కులు, పి.స్రవంతి 991, షాహిస్త తహ్నియ 990 మార్కులు సాధించారు. ద్వితీయ సం.ఎంపిసిలో బి. సోని 992, డి.రాజు 989 మార్కులు సాధించారు. ద్వితీయ సం. సిఇసిలో బి.శృతి 917, కె.చందు 916, పి.హర్షిత 913 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరము ప్రథమ సం. బైపిసిలో టి.సుస్మిత 436, అలీషా షాజి 435, జి. సంధ్యారాణి 434, బి. మహాలక్ష్మి 433, ఆర్. శ్రావణి 432, అస్మ 432, జి.బాంధవి 430, టి.బిందు 430 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపిసిలో కె.నర్మద 465 మార్కులు, కె. శిరిష 463, ఎం.జి.గీత 463, ఆర్.ప్రణవి 463, కె. విజయకుమార్ 463 మార్కులు సాధించారు. ప్రథమ సం. సిఇసిలో టి.శ్రావణి 341 మార్కులు సాధించారు.ఈ ఫలితాలు సాధించిన విద్యార్థులను పూలబొకెలతో అభినందించారు.వీరిని ప్రోత్సహించిన అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని, కళాశాల ప్రిన్సిపాల్స్ ఎ.శ్రీధర్, బి. మధుసూదన్ గుప్తలను విద్యార్థుల తల్లిదండ్రులను డైరెక్టర్లు డా.పి. జగదీశ్వర్, డా,జి. వరప్రసాదరావు, డా.బి.నాగేశ్వర్‌రెడ్డి, డా,ఎల్.సత్యనారాయణరెడ్డి లను అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ ప్రభంజనం

◆ అద్భుత విజయాలకు కేరాఫ్

◆ విద్యార్థులను అభినందించిన ప్రతిభ కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: ఇంటర్ ఫలితాల్లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రతిభ జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించింది.తమకు మరెవరు సాటి లేరని నిరూపించింది.ఎంపీసీ మొదటి సంవత్సరంలో ఇ.వైష్ణవి 468,యం.ఉపేంద్ర 468, యం.విజయలక్ష్మి, గణేష్, అక్షిత రెడ్డి, సాయి చరణ్ లకు 467, డి.కీర్తి, అయిషాత హరిన్, డి హర్షిత, కె.వర్షిని, హురియ రషీద్, ఆర్ విశాల్, శోభారాణి, యం.నవీన్ కుమార్,నితిన్,త్రిష విద్యార్థులు 466 మార్కులను సాధించారు. బైపిసి విభాగంలో నెక్కొండ హాసిని, కె.వైష్ణవి 436, సుప్రజ 435 మార్కులను సాధించారు. ఎంపీసీ రెండవ సంవత్సరంలో బి.అక్షిత 994,ఎల్.అమోఘ 993,ఎం. భవిత,శివ జ్యోతిక, తమీమా ఫాతిమా, ఎన్ వర్షిత్ రెడ్డి 992 మార్కులను తమసొంతం చేసుకున్నారు.బైపీసీ రెండవ సంవత్సరంలో ఏ.అక్షిత 994, అజీమ్ కౌసర్ 991, బైన్ బీన్ మహమ్మద్, ముదావత్ భూమిక 990 మార్కులను సొంతం చేసుకున్నారు. వీరితోపాటు ఎంపీసీ, బైపీసీ మొదటి విభాగంలో 514మంది విద్యార్థులు400 పైగామార్కులు సాధించగా, రెండో విభాగంలో 4 62 మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను,బోధించిన అధ్యాపకులను కళాశాల గౌరవ అధ్యక్షులు కె.మంజుల దేవి, వి లక్ష్మారెడ్డి, కె.విష్ణువర్ధన్‌రెడ్డి, కె.రఘు వర్ధన్‌రెడ్డి, కె.జనార్దన్ రెడ్డి, జి.వెంకటేశ్వర్‌రెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు.

ర్యాంకులు సాధించిన విద్యార్థులతో పతిభ కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం

అత్యుత్తమ ఫలితాలు సాధించిన సివి.రామన్ విద్యార్థులు

◆ విద్యార్థులకు అభినందనలు తెలిపిన కళాశాల యజమాన్యం

అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న సివి రామన్ కళాశాల యజమాన్యం

వనపర్తి క్రైమ్, ఏప్రిల్22 ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన సివి. రామన్ విద్యార్థులకు అభినందనలు తెలిపిన కళాశాల యజమాన్యం ఐపిఇ 2025 మొదటి,ద్వితీయ, సంవత్సరము ఫలితాలలో సివి రామన్ జూనియర్ కళాశాల విద్యార్థులు అన్ని గ్రూపులలో రాష్ట్ర స్థాయి మార్కులతో విజయభేరి మ్రోగించి, వనపర్తి జిల్లాలోనే చరిత్ర సృష్టించారు. ఎంపిసి ద్వితీయ సంవత్సరం 993 టి.చరణ్ తేజ, 993 అర్షియా, 992 రాధిక, 992 పి.సి అక్షయ, 992 విశ్వతేజ, 991 ఆర్. సంధ్య, 990 కె. అక్షిత,990 తులసి, 990 పైగా మార్కులు 8 మంది విద్యార్థులు సాధించడం జిల్లా రికార్డు. బైపిసి ద్వితీయ సంవత్సరం 998 అక్షయ, 984 మౌనిక, 982 శ్వేత, 982 నవ్య, సిఇసి ద్వితీయ సంవత్సరం 983 వెంకట్‌లు ఉత్తీర్ణత సాధించారు. ఎంపిసి ప్రథమ సంవత్సరంలో 467సానియా,465 శ్రావణి, 464 తనుశ్రీ,464 సుకన్య, 464 మేఘన, 462 ఐశ్వర్య, 462 హేమలత, 462 అక్షయ, 461 కురుమూర్తి, 461 లోకేష్, 461 అమ్‌తుల్ సోహా, 460 శ్రీనివాస్, 460 అనిల్, 460 మధు,460స్వాతిలు ఉండగా బైపిసి ప్రథమ సంవత్సరంలో 435 లక్ష్మీనారాయణ, 431 మధుమోహన్‌రెడ్డి, 428 సూర్యవర్షిణి, ఎంఇసి ప్రథమ సంవత్సరంలో 490 నందిని, 485 జ్ఞానేశ్వరి, సిఇసి ప్రథమ సంవత్సరంలో 440 ఆర్. వైష్ణవి ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రథమ, ద్వితీయసంవత్సరం, విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డా.కె.వీరయ్య, జాయింట్ సెక్రటరీ కె. వెంకటేశ్వర్లు, కోశాధికారి కె. కుమారస్వామి ప్రిన్సిపల్ ప్రకాశ్, మల్లిఖార్జున్‌విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు యస్.వి. రమణ, జమీర్‌ఖాన్, వెంకటేశ్వర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి లింగస్వామి పాల్గొన్నారు.

రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

-ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్22 ప్రభాతవార్త: రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని, రైతులు దళారులకు వడ్లు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి గిట్టుబాటు ధర పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి సూచించారు. పేదలకు కడుపు నిండా అన్నం పెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని గగ్గలపల్లి గ్రామంలో ఐకెపి మహిళ సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన సన్నరకం వరికి రైతులకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొకటి అమలు చేస్తుందని, ఉన్నత వర్గాల వారు తిన్నట్లె పేదలకు కూడా సన్నబియ్యం ఇవ్వలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం కూడా రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్నబియ్యం అందించడం లేదని అన్నారు. ప్రభుత్వం అనేక వ్యయ ప్రయాసాలకు ఓర్చి ఆహార భద్రత కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రమణారావు, మాజీ మార్కెట్ చైర్మన్ దొడ్ల ఈశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు జమ్ముల సతీష్ రెడ్డి, కొండ నగేష్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో పతిభ చూపిన విద్యార్థిని అభినందించిన గద్వాల ఎమ్మెల్యే

గద్వాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన గద్వాల శ్రీవాగ్దేవి జూనియర్ కాలేజీ విద్యార్థిని జమ్ములమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జమ్మిచేడు సతీష్ కూతురు ప్రవళిక ఎంపీసీ 467/470 మార్కులు సాధించి గద్వాల పేరును మార మోగించిన ప్రవళికకు శాలువా కప్పి స్వీట్ తినిపించి గద్వాల ఎమ్మెల్యే బండ్లకృష్ణ మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండంట్ డా,,జె మహేందర్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి సీనియర్ ఫ్యాకల్టీ కేకే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కామర్స్‌లో సత్తా చాటిన అలంపూర్ విద్యార్థి

అలంపూర్, ఏప్రిల్22 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అలంపూర్‌లో సిఈసి రెండవ సంత్సవరం చదువుకున్న జి.గణేష్ క

విద్య కమిషన్ చైర్మన్‌కు ఘనంగా సన్మానం

కల్వకుర్తి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ విద్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర విద్యాకమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్, టిసాట్ సీఈవో వేణుగోపాల్ రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ మనీలా సంజీవ్‌కుమార్ యాదవ్,సీనియర్ నాయకులు రామస్వామి, ఆలీలు వారిని ఘనంగా సన్మాని ంచారు. ఈ సందర్భంగా సంజీవ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి సహక రించాలని వారిని కోరారు. టి షాట్ ద్వారా పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు మేలు జరిగే విధంగా కార్యక్రమాలు రూపొందించాలని వారితో పేర్కొన్నారు. స్పందించిన విద్యా కమిషన్‌చే సభ్యులు చారకొండ వెంకటేష్, టి సాట్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రాంత విద్యార్థులకు మేలు జరిగేలా చూస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం సంజీవ్ కుమార్ యాదవ్ వారిని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

తెలకపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యాడ్‌లో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సన్నరకం వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇచ్చి రైతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి మోసం పోకూడదనితెలిపారు.అనంతరం మండల కేంద్రంలోను బస్టాండులో శివగంగ మినరల్ వాటర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, మండల మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరి పాఠశాలలో లారెల్స్ డే వేడుకలు

ఆలంపూర్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: స్థానిక అలంపూరు మాంటిస్సోరి పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన లారెల్స్ డే వేడుకలు అపూర్వంగా, హర్షాతిరేకాల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి శుభారంభం చేశారు. విద్యార్థుల బహుముఖ ప్రతిభను ప్రోత్సహిస్తూ ప్రతి సంవత్సరం నిర్వహించే లారెల్స్ డేలో విద్యా, క్రీడా, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పురస్కారాలుఅందజేయడమే కాక, వారి కృషికి అర్థవంతమైన గుర్తింపు నిస్తూ ప్రోత్సాహం అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బెస్ట్ స్టూడెంట్, అకాడమిక్ ఎక్సలెన్స్, సబ్జెక్ట్ టాపర్స్ (ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోలజీ, మ్యాథ్స్, సోషియల్, ఐఐటీ), బెస్ట్ రీడర్స్, బెస్ట్ క్యాలిగ్రఫీ (తెలుగు, ఇంగ్లీష్, హిందీ), బెస్ట్ ఇంప్రూవ్ మెంట్ అవార్డులు అందించబడ్డాయి. క్రీడా విభాగంలో విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీసేందుకు క్రికెట్, వాలీబాల్, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, కోకో, టెన్నీ కోయింట్, కబడ్డీ, త్రోబాల్ వంటి క్రీడలతో పాటు 100 మీటర్లు,400 మీటర్లు, రిలే పరుగు వంటి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించబడ్డాయి. బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది హౌస్, బెస్ట్ ప్రిఫెక్ట్, బెస్ట్ హౌస్ ఆఫ్ ది ఇయర్ వంటి ప్రత్యేక అవార్డులు ఆయా విభాగాల్లో మెరిసిన విద్యార్థులకు బహుమతులుగా ప్రదానం చేయడం జరిగింది. సీనియర్ ఉపాధ్యాయుల ద్వారా మెడల్స్, ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందజేయబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కె.యన్.వి. రవి ప్రకాశ్ మాట్లాడుతూ ప్రస్తుతం పోటీ ప్రపంచంలో విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే పోటీల్లో పాల్గొంటూ తమలోని ప్రతిభను శ్రమతో నిక్షిప్తం చేసుకుంటేనే వారుభవిష్యత్తులోసమాజంలో నిలదొక్కుకుంటారు" అనిఅన్నారు. విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇంకాఉన్నత స్థాయిలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి మాట్లాడుతూ "ప్రతీ విద్యార్థి చిన్ననాటి నుండే ఉన్నత లక్ష్యాలను సిద్ధంగా పెట్టుకొని, వాటిని సాధించేందుకు నిశ్చయ బలంతో ముందడుగు వేయాలి. విద్య అనేదికేవలం పాఠ్యపుస్తకాలపరిమితి కాదు, జీవన మార్గాన్ని నిర్దేశించేది" అని సూచించారు. ఈ వేడుకలో పాఠశాల డైరెక్టర్ శ్రీ కె.యన్.వి. రవి ప్రకాశ్ ఉపాధ్యాయ వర్గం, విద్యార్థులు విస్తృతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

బిజెపి బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలి

ఇటిక్యాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తెలంగాణలో బిజెపి పార్టీకే అధికారం ఇవ్వనున్నారని పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దేవదాసు నాయుడు కార్యకర్తలకు వివరించారు. మంగళవారం మండల పరిధిలోని ఉదండాపురం గ్రామంలో జిల్లా బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులు తిమ్మారెడ్డి నివాసంలో మండల స్థాయి పార్టీ సమావేశం పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దేవదాసు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మండలంలో 45 మందితో మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని అందులో నలుగురు ఉపాధ్యక్షులు, ఇద్దరు ప్రధాన కార్యదర్శులు, నలుగురు కార్యదర్శులు ఉండాలని ఇందులో అన్ని వర్గాలకు చోటు కల్పించాలని 45 మంది మెంబర్స్ కమిటీ సభ్యులుగా ఉండాలని వివరించి కొత్త మండల కమిటీ ఏర్పాటు చేస్తూ నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వంప్రజలకు అందిస్తున్న పథకాలు ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి సుకన్య యోజన పథకం గురించి ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన, ప్రధానమంత్రి కిసాన్ సమాన్ యోజన పథకాలపై కార్యకర్తలకు వివరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేస్తుండగా సీసీరోడ్లు, వీధిలైట్లు, గ్రామపంచాయతీభవనాల నిర్మాణాలు, అనేక పథకాలలో 90నిధులు కేంద్ర ప్రభుత్వానివే అన్నారు. అమలు అభివృద్ధిలో కేంద్రం పాత్ర ఉందని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తిమ్మారెడ్డి, మండల ఓబిసి ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, మునీందర్ రెడ్డి, పరమేష్,కృష్ణారెడ్డి, చింతలన్న, పరశురాముడు, జైపాల్ రెడ్డి, శషికాంతారెడ్డి, రవి, రామాంజనేయులు, శ్రీనివాసులు ఇతర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలో పోషణ పక్వాడ

చిన్నంబావి, ఏప్రిల్22 ప్రభాతవార్త : మండల పరిధిలోని వెల్టూర్, అయ్యవారిపల్లిలో అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా శిశువులకు, బాలింతలకు పోషకాలు గల ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీ టీచర్లు సూచించడం జరిగింది. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, తృణధాన్యాలు స్థానికంగా అందుబాటులో ఉండే ఆహారం తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రతి నెల బరువులు, ఎత్తు చూడడం ద్వారా పిల్లల ఎదుగుదల తెలుసుకోవచ్చని లోపపోషణ లేకుండా ,రక్త హీనత లేకుండా సరైన సమయానికి పిల్లలకు ఆహారం ఇవ్వాలని అవగాహన కల్పించడం జరిగింది. ప్రీస్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపిడిఓ రమణారావు ,ఎంపీవో రామస్వామి. ఎంఈఓ గణేష్, ఐసిడిఎస్ అధికారులు, ఏసీడీఓ ఝాన్సీ ,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆసియా,పంచాయతీ సెక్రటరీస్రవంతి, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, హెల్త్ డిపార్ట్మెంట్, ఆశలు వెల్టూరు అంగన్వాడీ కార్యకర్తలు హేమలత, సుజాత, అయ్యవారిపల్లి అంగన్వాడీ కార్యకర్త బడికల సుజాత, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, ఆశ కార్యకర్త కురువమ్మ, గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

కల్వకుర్తి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: అధిక ఉష్ణోగ్రతల వల్ల వడదెబ్బకు గురైన బాధితులకు ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల డీసీహెచ్ఎస్‌లు, ఆసుపత్రి సూపరిండెంట్‌లతో మంగళవారం జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూమ్ సమావేశంలో ఉష్ణోగ్రత చాలా ఎక్కువగా ఉండడంతో వడదెబ్బ తగిలి అధిక జ్వరంతో వచ్చే రోగులపట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని,వారికి సరియైన చికిత్స సకాలంలో అందించాలని సూచించారు అన్నారు. గత మూడు నెలల్లో కాన్పుల సంఖ్యలో మన కల్వకుర్తి ఆసుపత్రి మొదటి స్థానంలో ఉండడంతో కమిషనర్ అభినందిస్తూ మీరు ఎలాంటి జాగ్రత్తలు, సూచనలు గర్భిణీల పట్ల పాటిస్తున్నారో అదేవిధంగా రాష్ట్రంలో అన్ని యూనిట్లు ఫాలో అయ్యేటట్లు ఈ జూమ్ మీటింగ్ ద్వారా వివరించాలని ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ శివరాంను సూచించారని తెలిపారు.ఈ సందర్భంగా గైనకాలజిస్టులు, లేబర్‌రూమ్, ఆపరేషన్ థియేటర్స్ లో నర్సింగ్ సిబ్బంది తీసుకునే జాగ్రత్తలు ప్రోటోకాల్ గురించి వివరించారు. డైట్ మెనూ ప్రకారం ఆహారం ప్రతి రోగికి అందేలా పర్యవేక్షించాలని ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కమిషనర్ సూచించారు. ఈ జూమ్ మీటింగ్ కార్యక్రమంలో డాక్టర్ యశోద, డాక్టర్ పాండురంగ, నర్సింగ్ సూపరిండెంట్ శిరోమణి, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ బాలమణి, జై మెర్సి, సునీత, ఫార్మసిస్ట్ మైకేల్, మనోహర్‌లు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన చేవెళ్ల ఎంపీ

మహ్మదాబాద్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మంగళవారం నాడు చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పరిగి నియోజకవర్గ మహ్మదాబాద్ మండల కేంద్రంతోపాటు వెంకరెడ్డిపల్లి, ఐకెపి సెంటర్‌లను సందర్శించి ధాన్యం కొనుగోలుపై వివరాలు సేకరించి రైతులకు మొన్న కురిసిన అకాల వర్షాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే టార్పాలిన్ కవర్స్, సుత్తిల్లు తేమ శాతం కారణంతో ధాన్యం కొనుగోలు జాప్యంలో చేయొద్దు అని అధికారులను రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఫసల్ బీమా అమలు చేయాలని అకాల వర్షంతో ఏర్పడిన నష్టానికి రైతులను ఆదుకోవాలని మండలంలో అన్ని గ్రామాలలో ఐకెపి సెంటర్లను త్వరగా ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి మండల అధ్యక్షులు మూస నరసింహ, జిల్లా కౌన్సిల్ నెంబర్ కుర్వకృష్ణ, ఎస్ ఆర్మీ తిరుపతిరెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు పోతుల బసప్ప, ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ రెడ్డి, మాజీ బీజేవైఎం అధ్యక్షులు శ్రీనివాసులు, అనంతయ్య, హరిప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు నరేష్,రమేష్ నాయక్, నవీన్, కుమ్మరి రాములు, వెంకటరెడ్డి, బిజెపి కార్యకర్తలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

30 రోజుల్లో భూ సమస్యల పరిష్కారం

- భూధార్ కార్డులతో రెవిన్యూ చట్టంలో నూతన ఒరవడి
- గ్రామస్థాయిలోనే భూ సమస్యల పరిష్కారం
- 1000 మంది సర్వేయర్లతో పాటు విఆర్‌ఓల నియామకం
- వనపర్తి శాసనసభ్యుడు తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టంతో భూ సంభంధిత సమస్యలు 30 రోజుల్లో పరిష్కారం అవుతాయాని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గోపాల్ పేట, రేవల్లి, ఏదుల మండలాలలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి అయన హాజరై మాట్లాడారు. ప్రతి రైతు భూమికి భూ దార్ కార్డులను ఇవ్వనున్నరని తెలిపారు.ఈ కార్డులో భూమికి సంభందించిన అన్ని వివరాలు నిక్షిప్తమై ఉంటాయన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో భూ సమస్యలను పరిష్కరించకపోగా 18 లక్షల ఎకరాలకు సంబంధించిన భూదస్త్రాలను మాయం చేసి కాజేశారని, అదే వీటిని ప్రశ్నించిన రైతులపై కేసులు బనయించారన్నారు. వీఆర్వో వ్యవస్థ గ్రామాలలో భూ ఆక్రమణలకు పాల్పడేందుకు ఇబ్బందులు అవుతాయని గ్రహించిన గత పాలకులు విఆర్ఓ వ్యవస్థను రద్దు చేయడం జరిగిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించబోతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జాయింట్ కలెక్టర్ యాదయ్య,ఆర్డీవో సుబ్రహ్మణ్యం,ఆయా మండలాల తాసిల్దారులు, గోపాల్‌పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్యశీలరెడ్డి, రేవల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పర్వతాలు, శివన్న, సురేష్ గౌడ్, సురేందర్, సుఖేందర్ రెడ్డి, జానకి రాముడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు...

ఎండనకా, వాననక శ్రమించి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఊపేక్షించేది లేదని ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి వరకు ఆయన

బాలయ్య ఇంట్లో సహపంక్తి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

పెద్దమందడి మండలంలోని వెల్టూర్, బలీద్‌పల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన మహిళా సమాఖ్య, పిఎసిఎస్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల ట్రక్ షీట్లను పరిశీలించి ట్రక్ షీట్లలో తరుగు తీసినట్లుగా గమనించిన ఎమ్మెల్యే తరుగు ఎందుకు వచ్చిందని ప్రశ్నించగా పొంతన లేని సమాధా నాలు చెప్పడంతో ఆయన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎక్కడ రైతుకు నష్టం జరిగే పని చేయకూడదని నష్టం జరిగే పని చేసే వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఆయన ఉన్నతాధికారులకు సూచించారు. తరుగు పేరుతో మిల్లర్లు ఇబ్బంది పెడితే తనకు నేరుగా ఫోన్ చేయాలంటూ స్వయంగా తానే వచ్చి మీ లారీలను అన్లోడ్ చేయిస్తానంటూ రైతులకు భరోసా కల్పించారు.

ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు...

ఏదుల, శ్రీరంగాపూర్ నూతన తహసిల్దార్ కార్యాలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మాణాలు మొదలు పెట్టాలంటూ ప్రొసీడింగ్‌లు కలెక్టర్ జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ తహసిల్దార్ కార్యాలయాల నిర్మా ణంతో ఆయా మండలాల ప్రభుత్వ పాలన వ్యవస్థకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. శ్రీరంగాపురం మండలంతో పాటు నూతనంగా ఏర్పడిన ఏదుల మండలానికి సైతం తహసిల్దార్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి నిధుల మంజూరీకి కృషిచేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికిఆయా మండలాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

దళిత వాడలో సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్...

రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, జిల్లా కలెక్టర్లు, తినే సన్న బియ్యం భోజనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ అందించాలన్న సదూద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రేవల్లి మండల కేంద్రానికి చెందిన దళితుడు కుంటోళ్ల బాలయ్య ఇంట్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శసురభి ఆర్డీవోసుబ్రహ్మణ్యం, తాసిల్దార్ లక్ష్మీదేవి, డిపిఆర్ఓ సీతారాం, బాలయ్య కుటుంబ సభ్యులతో కలిసి సన్నబియ్యంతో సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి రేషన్ బియ్యం ఎలా ఉన్నాయంటూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గోపాల్‌పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్యశీల రెడ్డి రేవల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పర్వతాలు, సురేష్ గౌడ్, రాములు రాజయ్య వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

ఉప్పునుంతల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: బడి ఈడు కలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాల చేర్పించాలని, బడి ఈడు కలిగి బడి బయట ఉన్న ప్రతి ఒక్కరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ముందస్తు బడిబాట కార్యక్రమం సోమవారం నుంచి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రెండో రోజైన మంగళవారం మండలంలోని తాడూరు ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థుల ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల పట్ల అవగాహన కల్పించారు. ప్రైవేటు పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాల లేమిన్న అనే నినాదంతో అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చదివించడం ద్వారా ఈ సమాజంలో సాంఘిక, సామాజిక, ఆర్థిక,సాంస్కృతిక అసమానతలను తొలగించడానికి ప్రభుత్వ పాఠశాలలు ఎంతో దోహద పడుతున్నాయని తల్లిదండ్రులకు వివరించారు. అదే విధంగా ప్రాథమిక విద్య అనేది తల్లిదండ్రుల దగ్గర ఉంటూ పూర్తి చేసినట్లయితే విద్యార్థులకు మనో వికాసం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని, భాషా తత్వవేత్తల, విద్యావేత్తల అభిప్రాయం, అందుకోసం ఒత్తిడి లేనటువంటి తల్లిదండ్రులకు అతి చెరువలోనే, భయం లేనటువంటి విశాలమైన తరగతిగదులు, విశాలమైన ఆటల ప్రాంగణం,

తాడూరులో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థుల మానసిక స్థాయిని బట్టి విద్యను బోధించే నిష్ణాతులైన ఉపాధ్యాయుల బోధన ఉంటుందనివారు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పిస్తే ఉజ్వల భవిష్యత్తు పై తల్లిదండ్రులు ప్రభుత్వ బడిలో చదివే విధంగా నిర్ణయం తీసుకోవాలని ఆహ్వానిస్తూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మినారాయణ, రామస్వామి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

25న భూభారతి అవగాహన సదస్సు

చిన్న చింతకుంట, ఏప్రిల్22 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి పథకాన్ని రైతులు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈనెల 25న మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు మండల తహసీ ల్దార్ ఎల్లన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈ భూభారతి అవగాహన సదస్సును బుధ వారం నిర్వహించాల్సి ఉండగా అనివార్య కారణాల వల్లఈ అవగాహన సదస్సును 25న నిర్వహిస్తు న్నట్లు ఆయన తెలిపారు .ఈ భూభారతి అవగాహన సదస్సుకు మండలంలోని రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

వెల్దండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని పశుపోషకాలుతప్పకుండా గాలికుంటు వ్యాధినివారణ టీకాలను వేయించాలని పశువైద్యాధికారి శ్యాంసుందర్ అన్నారు. వెల్దండ మండలంలోని అజిలాపూర్, కుప్పగండ్ల, సిలోనిబావి తాండ గ్రామాలలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను అందించారు. ఈ టీకాల వలన పశువులలో వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని డాక్టర్ శ్యాంసుందర్ అన్నారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది నరేష్ రెడ్డి, నరసింహ, ఫణిందర్ రెడ్డి, శ్రీను, తిరుపతయ్య, గోపాల్, మిత్రలు బాలు, మొగులయ్య, సాయిబాబా, విజేందర్, రైతులు చిన్నయ్యగౌడ్, నరేష్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, ఎల్లయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

భూత్పూర్,ఏప్రిల్ 22,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన భూత్పూర్ మండలంలోని కరివెన,తాటికొండ, వెల్కిచర్ల, కప్పెట,మొల్గర, మద్దిగట్ల,హస్నాపూర్,పోతులమడుగు,అన్నాసాగర్,భూత్పూర్‌లకు చెందిన 27కల్యాణ లక్ష్మి,2షాదీముబారక్ చెక్కులను మంగళవారం భూత్పూర్ పట్టణంలోని కేవీఎన్ ఫంక్షన్‌హాల్‌లో లబ్ధిదారులకు తహసిల్దార్ జయలక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్‌లు ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదేశాల మేరకు పంపిణీ చేశారు.ఒక్కొ లబ్ధిదారునికి రు.1,00,116ల చొప్పున 29మందికి రు.29లక్షల 3వేల 364ల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ డీటీ గీత,ఆర్ఐలు వెంకటేష్,బాలసుబ్రమణ్యంలతో పాటు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్సింహులు,ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియా నాయక్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మందడి నర్సింహారెడ్డి,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్‌తో పాటు నాయకులు బోరింగ్ నర్సింహులు,గడ్డం ఎల్లప్ప,బజార్ పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

వెల్దండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:వెల్దండ మండలంలోని చెర్కూర్ గ్రామానికి చెందిన నీలం లక్ష్మిదేవీ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేర్కా రాజశేఖర్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే రూ.20వేల చెక్కును మంజూరు చేయించారు. మంగళవారం సీఎం సహాయనిధి చెక్కును బాధితురాలికి రాజశేఖర్ అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు బాలకృష్ణ, యాదయ్య, ముత్యాలు, మహేష్, చంద్రయ్య, బాలయ్య తదితరులున్నారు.

ఘనంగా వార్షికోత్సవం వేడుకలు

ఉట్కూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: ఉట్కూరు మండల పరిధిలోని తిప్రాసపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవం కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచాలని విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు డాన్స్ నాటికలు ఆకట్టుకునే విధంగా ప్రదర్శనలు చేశారని అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అత